

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 12 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


# పట్టాభి రాముడికి పట్టు వస్త్రాలు నేయించిన ఎమ్మెల్యే అమిలినేని

**పట్టు వస్త్రాలతో గాంధీ కూడలి నుంచి కాలినడకన ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే - లక్ష పూలు తీసుకువచ్చిన ముస్లిం సోదరులు - అడుగడుగునా జన నీరాజనాలతో ఆలయానికి చేరుకున్న పూలు, పట్టువస్త్రాలు - పట్టు వస్త్రాలు తీసుకువచ్చిన ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు - అయోధ్య బాలరాముడి ఆలయానికి గంటలు అందించిన రాజేంద్ర నాయుడు**



ముస్లిం సోదరులతో కలిసి లక్ష పూల ను తీసుకువస్తున్న ఎమ్మెల్యే



స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పిస్తున్నఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**

అతి పురాతన పట్టాభి సీతారాముడి పట్టాభి షేక మహో త్స వానికి ఆ పట్టాభి రాముడి కోసం ప్రత్యేకంగా ధర్మవరంలో తయా రు చేయించిన పట్టు వస్త్రాలు, హిందూ ముస్లింల ఐక్యతను చాటు తూ ముస్లిం సోదరులు తీసుకు వచ్చిన లక్ష పూలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆలయానికి తీసుకు వచ్చారు. అనంత రం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సాంప్రదాయ బద్ధంగా స్వామివారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించారు. అనం తరం స్వామి వారి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే అమిలినేని మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారిగా హిందూ, ముస్లింల ఐక్యత మన కళ్యాణదుర్గంలో వచ్చిందన్నారు.

ఆ శ్రీరామ చంద్రుడి ఆశీస్సులతో మన ప్రాంతంలోని రైతులు మంచి పంటలు పండించాలని, అలాగే స్వామి ఆశీస్సులతో త్వరగా బిటిపి కాలువ పూర్తి అయ్యేలా దీవించాలని, అలాగే ఇలాగే హిందూ ముస్లిం సోదరులు కలిసి మెలిసి ఐక్యతగా ఉండి అభివృద్ధి సాధించాలని ఆ భగవంతున్ని ప్రార్థించానన్నారు. అనం తరం ఆలయంలో ఏర్పాటు చేసి న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. బ్రహ్మోత్స వాల్లో అన్ని సక్రమంగా జరిగేలా పనిచేసిన కమిటి సభ్యులను, ముస్లిం సోదరులను ప్రత్యేకంగా సన్మానించారు.






# కూటమి వచ్చాకే పంచాయతీలకు నిధులు, సర్పంచులకు గౌరవం

**- విద్యుత్ సమ్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని ఆదేశం - త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ - రాజీవ్‌కాలనీ పంచాయతీలో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు.

మంగళవారం చేపట్టిన మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన రాజీవ్‌కాలనీ పంచాయతీలోని ప్రియాంకనగర్, ముత్యాలమ్మకాలనీ, నేతాజీనగర్, మహదేవ నగర్‌లో అధికారులు, నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ప్రధానంగా విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ, ఇళ్ల పట్టాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ స్తంభాలు వంగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు ఇళ్ల వద్దనే వున్నాయన్నారు. ఇలాంటి అనేక సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వీటిని పరిష్కారం చూపించాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. రాజీవ్‌కాలనీ పంచా యతీ లో చాలా మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే గత వైసిపి ప్రభుత ్వంలో ఒక ఇల్లు కూడా ఇచ్చిన పాపానపోలేదన్నారు. కనీసం డ్రైనేజి వ్యవస్థను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో పంచాయతీలకు ఎక్కడ నిధులు ఇవ్వక అన్ని చోట్ల ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 1450 కోట్ల రూపాయల నిధులు పంచాయతీలకు ఇచ్చామన్నారు. దీంతో పంచాయతీల్లో అభివృద్ధి కనిపిస్తోందని సర్పంచులకు గౌరవం వచ్చిందన్నారు. రాజీవ్‌కాలనీలో ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ హరి, లింగమయ్య స్వామి, చౌడయ్య, శోభ, ధనమూర్తి, రామిజా బి, దాదాపీర్, సాదిక్‌వ లి, బిజెపి నాయకులు వెంకటేష్, పలు కార్పో రేషన్ల డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసి ంహులు, పరమేశ్వర్, పిఎల్ఎన్ మూర్తి, మహిళా నాయకురాలు చరిత, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయ కులు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్య క్షులు తొండ పునాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధికారప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి బోయ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మనిరవి, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నాగభూ షణం, మాజీ కార్పోరేటర్ పావురాల శేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు వన్నూరప్ప, గోపాల్‌గౌడ్, వేలూరు మారుతినాయుడు, ఈడిగ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.






# రెడ్‌బుక్‌లో రైతు సంక్షేమం లేదా..లోకేష్..

**- గిట్టుబాటు ధర లేక వ్యవసాయాన్ని వదిలేసే పరిస్థితికి రైతాంగం - మంగళవారాన్ని అప్పుల వారంగా మార్చిన ఘనత చంద్రబాబుది - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

.కూటమిప్రభుత్వంలో ప్రతిదానికి రెడ్‌బుక్ పేరు వాడుతుంటారని, రైతులకు మద్దతు ధర ఇవ్వాలన్నది రెడ్ బుక్‌లో లేదా లోకేష్.. మీ తండ్రి చంద్రబాబుకు ఈ విషయంచెప్పలేదా అని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జిల్లాలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. పంట పెట్టి పంట పండిస్తే గిట్టు బాటు ధర లేక దళా రుల పరం అవుతోందన్నారు. కూటమి పాలనలో రైతుల గురించి పట్టించు కున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పుతున్నా ఆచరణలో మాత్రం అమలు క ఆవడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధర క్షేత్రస్థాయిలో రైతులకు దక్కడం లేదన్నారు. శనగ ధర గతంలో 8వేలు ఉంటే నేడు రూ.5500లకు పడిపోయిందన్నారు. అదే విధంగా కందులు ధర గతంలో రూ.10వేలు ఉంటే నేడు రూ.6300 లకు, మొక్క జొన్న ధర గతంలో రూ.6వేలు ఉంటే నేడు రూ.2వేలకు పడిపో యింద న్నారు. అదే విధంగా మిరప పంట గతంలో రూ.30వేల వరకు ఉంటే నేడే రూ.5500లకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. వేరుశన గకు 40 కెజిలకు ధర చెల్లించి 50 కేజీలు తీసుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం జిల్లాలోని ప్రజా ప్రతినిధులు రైతు సమస్యలపైన, రైతు గిట్టుబాటు ధరపైన సమీక్ష కూడా చేయకపోవడం దౌర్భాగ్యకరమన్నారు. జిల్లాలో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కిరాక నష్టాల్లో కూరుకుపోతూ వ్యవసా యాన్ని కూడా వదిలేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజా ప్రతినిధులు రైతు లను గాలికి వదిలేశారని, గ్రామాలకు వెళితే వాస్తవ పరిస్థితులు తెలుస్తా యన్నారు. అదే విధంగా భూగర్భ జలాలు కూడా అడుగంటు తున్నా యన్నా రు. 9 గంటలు విద్యుత్ ఒకేసారి అవసరం లేదు, రెండు విడతల్లో ఇచ్చేలా తమ దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. అదే విధంగా వేసవి సమీపి స్తున్న తరుణంలో తాగునీటి ఎద్దడి కూడా తలెత్తే పరిస్థితి ఉందని, వాటి నివార ణపై కూడా ముందస్తుచర్యలు తీసుకోవడంలో ప్రజా ప్రతినిధులు, అధికా రులు కనీస దృష్టి సారించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికార ంలోకి వచ్చిన తర్వాత అప్పులు చేస్తోందే తప్పా ప్రజా సంక్షేమం అందించడం లేదన్నా రు. 9 నెలల పాలన లోనే రూ.1.26 లక్షల కోట్లు అప్పు లు తీసుకొచ్చి ప్రతి మంగళ ^వారాన్ని అప్పుల వారంగా మార్చిన ఘనత చంద్రబా బుకు మాత్రమే దక్కుతోం దన్నారు. 9 నెలల పాలనలో ప్రజా ప్రతినిధులు కమిషన్ల కోసం, ఆదాయ మార్గాలపై దృష్టి సారించారు తప్పా రైతు సంక్షే మం, ప్రజా సంక్షే మం పట్టి ంచు కోలేదన్నారు. కూటమి పాలనలో అన్ని వర్గాల ను మో సం చేశారని, చివరికి మందు బాబులను కూడా మోసం చేసి న ఘనత చంద్ర బాబుకు దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో దేశంలో ఏ రాజకీయ నేత చెప్పని విధంగా నాణ్యమైన మద్యాన్ని అందిస్తాన నిచెప్పిన ఏకైక రాజకీయ నేత దేశ చరిత్ర లోనే చంద్రబాబునాయుడు అన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ధరలను పెంచి మందుబాబులను కూడా మోసం చేశారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా మద్యం షాపులు 14 శాతం మార్జిన్ పెంచడం వెనుక కూటమిలోని ప్రభుత్వ అధినేత వ్యాపారస్తులకు మధ్య జరిగిన అగ్రిమెంట్‌లో భాగమేనన్నారు. రాష్ట్రంలో ప్రతి మద్యం షాపులోనూ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉందని, వారికి ఆర్థికంగా మేలు చేసేందుకే మార్జిన్‌ను పెంచడంతోపాటు మద్యం ధరలను పెంచారని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రజా ప్రతినిధులు రైతాంగ సమస్యలపై దృష్టి సారిం చాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లాప్రధాన కార్యదర్శి ఆల మూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మల్లెల వేణు, జేసిఎస్ కన్వీనర్ శివారెడ్డి పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్ పార్కులో ప్రారంభం కాని 47 యూనిట్లు రద్దు

**- వాటి స్థానంలో కొత్త నోటిఫికేషన్ జారీకి చర్యలు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**





జూమ్ వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, పాల్గొన్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

రాయదుర్గం టెక్స్‌టైల్ పార్కులో ప్రారంభం కాని 47 యూనిట్లను రద్దు చేస్తూ వాటి స్థానంలో కొత్త నోటిఫికేషన్ జారీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయదుర్గం టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జూమ్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ నిర్వహించగా స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సుహానాసోనీ, కమిటీ మెంబర్లు ప్రసాద్, ఇబ్రహీం, రాయదుర్గం తహాశీల్దార్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయదుర్గం టెక్స్‌టైల్ పార్కులో వీధిదీపాలు వెలిగేలా సంబంధిత పంచాయతీ అధికారులకు ఆదేశాలిచ్చి మరమ్మతులు చేయించాలని కళ్యాణదుర్గం ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. రాయదుర్గంలో అరవింద్ కంపెనీవారు వారి యూనిట్లు నెలకొల్పేందుకు కోరుతున్న భూమిని పార్కులో గాని రాయదుర్గంలోని ఏపిఐఐసి వారి వద్ద వున్న భూముల నుండి కేటాయింపు చేసేలా తగు చర్యలు తీసుకోవాని ఏపిఐఐసి జోనల్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. తదుపరి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని రాయదుర్గంలో ఏర్పాటు చేయాల్సిందిగా జోనల్ మేనేజర్‌కు కలెక్టర్ సూచించారు.

**జిల్లా కలెక్టర్ ఆమోదం కొరకు ప్రవేశపెట్టిన తీర్మాణాలు :**

రాయదుర్గం టెక్స్‌టైల్ పార్కులో ఇదివరకే 47 మంది యూనట్ హోల్డర్లకు ప్లాట్లను కేటాయించబడి నేటికి యూనిట్లను ప్రారంభించలేని ప్లాట్లను నిబంధనలకు లోబడి క్యాన్సెల్ చేసేందుకు జిల్లా చేనేత, జౌళిశాఖ అధికారి అనంతపురం వారు తీర్మానం ప్రవేశపెట్టగా ఏదైనా కంపెనీ అక్కడ కొనుగోలు చేయుటకు, యూనిట్ ఏర్పాటు చేయులకు ఆకస్తిగా ముందుకు వచ్చే అవకాశం వున్నదా లేదా విచారించి ఏబిఐఐసిని సంప్రదించి నిబంధనలకు లోబడి సదరు ప్లాట్ల కేటాయింపును రద్దు చేసేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్/చైర్మన్ ఆమోదించారు. రద్దు చేసిన ప్లాట్లను ఆసక్తిగల ఔత్సాహిక పారశ్రామికులకు కేటాయించుట కొరకు, ప్రస్తుతం మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్లాట్ల ధరను నిర్ణయించేందుకు నోటిపై చేసి కొత్త అప్లికేషన్ తీసుకోవాలని సూచించారు. కమిటీ మెంబర్ ప్రసాద్ మాట్లాడుతూ రాయదుర్గంలో అరవింద్ కంపెనీ బెంగుళూరు వారు మూడు ఎకరాల భూమిని అడుగుతున్నారని తద్వారా 500 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆ సంస్థ పేర్కొందని, వారికి భూమి కేటాయించాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు.

# పిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి (కల్చరల్), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

పిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు సంక్షేమ మరియు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలల సంక్షేమం,రక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.రత్న,జిల్లా మహిళాభివృద్ధి, సంక్షేమ, సాధికారిక సంస్థ పిడి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ సమాజంలో పిల్లల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పి, పిడి వరలక్ష్మి

తెలిపారు. ముఖ్యమైన 12 డిపార్ట్మెంట్ల కలయిక మిగతా 3లో...

# నేడే శ్రీ కొండమీదవెంకటరమణస్వామి రథోత్సవం


**- అరుణాచలం తరహాలో అఖండ జ్యోతి**

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వెలసిన శ్రీ కొండమీదవెంకట రమణస్వామి జిల్లాలోనే అతి పురాతన ఆలయాల్లో ఒకటైన కొండమీదవెంకట రమణస్వామి, దేవరకొండ పై వెలశారు,దేవాదాయశాఖ అధికారులు, గ్రామస్తులు, దాతల సహకారంతో తొలిసారిగా అరుణాచలం తరహాలో అఖండ జ్యోతిని ఏర్పాటుచేశారు. ఈ అఖండ జ్యోతి నేడు సాయింత్రం 6.45 గంటలకు జ్యోతిని వెలిగిస్తారు.1000 లీటర్ల నెయ్యి నిల్వ సామ ర్థ్యంతో వెలిగే విధంగ ఏర్పాట్లు చేశారు.అనంతపురం నగరంతోపాటు చుట్టు ప్రక్కల గ్రామాలవారు దాదాపు 20 కిలోమీటర్లు దూరం వరకు జ్యోతి వెలుగు కనిపించేలా ఏర్పాట్లు చేశారు. బ్రహోత్మత్స వాల్లో బాగంగా 8వ రోజు మాఘశుద్ధ పౌర్ణమి రోజున అత్యంత వైభవంగా రథోత్స వం నిర్వహిస్తారు. రథోత్సవం తిలకించడానికి వేలాదిమంది భక్తులు రాష్ట్రం నలు మాలల నుండి కాక తెలంగాణ,కర్నాటక రాష్ట్రలనుండి భక్తులు పాల్గొంటారు. 7వ రోజు శ్రీ కొండమీద వెంకటరమణస్వామి శ్వేత గజవాహనం పై భక్తులకు దర్శనమిస్తారు.గ్రామ ప్రజలందరు స్వామివారికి కాయ కర్పూరం, పూలహారాలు సమర్పించి ముక్కులుతీర్చుకుంటారు. స్వామివారు ఊరేగే రథోత్స వాన్ని రంగు రంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి పౌర్ణమిరోజు తెల్లవారుఝూంన శ్రీదేవి,భూదేవిలతో కళ్యాణోత్స వం నిర్వహిస్తారు.ఆలయం కమిటి, దేవాదయశాఖ ఆధ్వర్యంలో అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు. గ్రామ సర్పంచు ఎ.పార్వతి ఆధ్వర్యంలో రథోత్స వానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ తమ సిబ్బందితో పారిశుద్ధ్యం పనుల్లో భాగంగా తాగునీరు,విద్యుత్,మరుగుదొడ్లు ఏర్పాటుచేయడం జరిగింది.



కొండమీదవెంకటరమణ స్వామి రథోత్సవం



అఖండజ్యోతి

# ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల సమీక్ష..!



అధికారులతో సమిక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిరటౌన్, జనవరి 11, ప్రభాతవార్త**

ఇరిగేషన్ శాఖ నుండి రైతులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు , మాజీ ఎమ్ ఎల్ సి గుండుమల తిప్పేస్వామి లు ఆదేశించారు. మడకశిర పట్టణం, ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం లో మంగళవారం ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్.సి, ఇఇ, ఎఇ, లతో ఆయకట్టు చెరువు సంఘం అధ్యక్షులతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎం.ఎస్.రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు, సామాన్యులకు అవసరమైన నిత్యావసరాలకు నీరు, తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించే పలు అంశాలపై సమీక్షలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చర్చించారు. రానున్న వేసవి దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు,అధికారులు,తదితరులు,పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి విద్యార్థి ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న బలరామిరెడ్డి

**హిందూపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

పట్టణంలోని బాల యేసు డిగ్రీ కళాశాలలో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సూరి సద్మ జాతీయ సమైక్యత శిబిరానికి అర్హత సాధించినట్లు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ సమన్వయ అధికారి ఆచార్య, మురళీధర్ రావులు తెలిపినట్లు బాల యేసు కళాశాల నిర్వాహకులు తెలిపారు ఫిబ్రవరిని నేల 16 నుండి 22వ తేదీ వరకు మహారాష్ట్రలోని కొల్హాపూర్ శివాజీ విశ్వవిద్యాలయంలో జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున విద్యార్థిని పాల్గొంటుందని బలరాం రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థిని బాలయేసు కళాశాల యజమాని బలరాంరెడ్డి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జియాఉల్లా ఖాన్, కార్యక్రమా అధికారుల అశ్వర్థ నారాయణ, హరీష్, అధ్యాపకులు శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు పరిష్కరించండి

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్, డి.ఇ. రమేష్

హిందూపురం మున్సిపాలిటీ ఐదవ వార్డు ఆబాద్ పేట తదితర ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ అధికారులను ఆదేశించారు. వార్డు పర్యటనలలో భాగంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఐదవ వార్డులో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వీధిలైట్లు, తాగునీటి సమస్య, తదితర సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు చైర్మన్ వెంట మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, కౌన్సిలర్ ఇర్షాద్ అహ్మద్, మున్సిపల్ డి.ఈ.ఈ వాణి, ఏ.ఈలు జనార్ధన్, ధీరజ్, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిఐ రాజగోపాల్ నాయుడు

డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హిందూపురం ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు తెలిపారు రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, వాహనాల నడిపేటప్పుడు రాష్ డ్రైవింగ్ చేయడం, అధిక సంఖ్యలో ప్యాసింజర్లను తరలించడం లాంటివి చేస్తే చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరూ మీ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## ఘనంగా మాజీమంత్రి లక్ష్మీదేవమ్మ వర్ధంతి

**కంబదూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



లక్ష్మీదేవమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మాజీ మంత్రివర్యులు దివంగత ఎం. లక్ష్మీదేవమ్మ వర్ధంతి వేడుకలను కంబదూరు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ లక్ష్మీదేవమ్మ సేవలను కొనియాడారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవమ్మ కుమారుడు శ్రీధర్, ఆమె కోడలు వైసిపీ నేత చందన శివాజీ, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములుకనూరు తిమ్మ రాయుడు, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, పట్టణ కన్వీనర్ వద్దే వెంకటప్ప, గోవిందు, ఎంపీపీ కుమారుడు భీమేష్, వైఎస్ఆర్ సీపీ జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, ఆర్టిఐ విభాగపు అధ్యక్షుడు కిరణ్, మల్లికార్జున,క్రాంతి, వద్దే ప్రసాద్,గంగాధర, శివ ప్రసాద్, దినకర్,జయన్న, హనుమంత రాయుడు పాల్గొన్నారు.

## కరెంటు వైర్లు తొలగించిన గ్రామ సర్పంచు

**బెలుగుప్ప, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో నక్కలపల్లి గ్రామంలో రాయదుర్గం డిపోకు చెందిన ఆర్టిసి బస్సులు మూడు రోజుల నుంచి బస్సు రావడం లేదని, ఆ గ్రామ ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామ సర్పంచు రామిరెడ్డి పొలేరమ్మ గుడి వద్ద కరెంటు వైర్లు జగ్గడంతో బస్సు రాలేదని తెలుసుకుని వెంటనే ఆ కరెంటు వైర్లను తొలగించి బస్సు తిరిగే విధంగా సౌకర్యంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బస్సు ముందు నిలబడిన గ్రామ పెద్దలు

## ప్రజా సమస్యలు ప్రజాప్రతినిధులకు పట్టవా..?

### తూతూ మంత్రంగా సాధారణ సర్వసభ్య సమావేశం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ జడ్పిటిసి

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి జెడ్పిటిసి ప్రభావతమ్మ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధికారులకు అందరూ హాజరు కాగా ప్రజాప్రతినిధులు మాత్రం తమకేమీ పట్టనట్టు ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశం కు హాజరు కాకపోవడంతో పలు విమర్శలకు దారితీస్తున్నాయి ప్రతి మూడు నెలలకోసారి జరిగే సాధారణ సర్వే సమావేశం కు హాజరుకాని ప్రజాప్రతినిధులు ప్రజలకు ఏమి సేవలు చేస్తారన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఉన్న సభ్యులతోనే తూతు మంత్రంగా సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు సమావేశంలో జడ్పిటిసి మాట్లాడుతూ ప్రతివారం జరిగే గ్రీవెన్స్కు అధికారులు హాజరు కాకపోవడం పై మండిపడ్డారు రాబోయే మూడు నెలలు వేసవికాలం కావున ప్రతి ఒక్క అధికారి గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజా ప్రతినిధులు లేక ఖాళీ కుర్చీల దృశ్యం

## సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

### - అడిషనల్ ఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరి

**గుత్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**




అడిషనల్ ఎస్పి మాట్లాడుతున్న దృశ్యం

నేటి సమాజంలో ఆధునిక పరిజ్ఞానం ద్వారా ఆన్‌లైన్ ద్వారా సైబర్ నేరగాళ్ల వాపాలకు పాల్పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా అడిషనల్ ఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పేర్కొన్నారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరి మాట్లాడుతూ ఇంటర్‌నెట్, మొబైల్ డేటా వినియోగంతో దేశంలో ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. సైబర్ మోసగాళ్లు రకరకాల పేర్లతో మభ్యపెట్టి అమాయకులను దారుణంగా వంచిస్తున్నారన్నారు. ఎంతో మంది వీరి బారినపడి డబ్బులతో పాటు ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారన్నారు. ప్రతి ఏటా వేల కోట్ల రూపాయలను సైబర్ మోసగాళ్లు కొల్లగొడుతున్నారన్నారు. ఆన్‌లైన్ మోసాలకు మనదేశం 2024 మొదటి 9 నెలల్లోనే 11 వేల కోట్ల రూపాయల నష్టపోయిందని హోంశాఖ మంత్రిత్వశాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేటర్ సెంటర్ (ఐ4సి) వెల్లడించింది. ముఖ్యంగా స్టాక్ ట్రేడింగ్, ఇన్‌వెస్ట్‌మెంట్, సంబంధిత పేర్లతో కోట్లు మాయం చేశారని పేర్కొంది. అలాగే డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి కోట్లు దోచేశారన్నారు. ఆన్‌లైన్ మోసాలపై ఈ ఏడాది ఇప్పటి వరకు దాదాపు 12 లక్షల ఫిర్యాదులు వచ్చినట్లు సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టం తెలిపింది. వచ్చే ఏడాదిలోను సైబర్ దాడుల ముప్పు కొనసాగుతోందన్నారు. ఆయన మాట్లాడుతూ అప్రమత్తతే రక్షణ కవచమని సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా వుండాలంటే స్వీయ అప్రమత్తతే ఆయుధమని సూచించారు. మొబైల్‌ఫోన్లు, వ్యక్తిగత ఇ-మెయిల్, వాట్సాప్ లో వచ్చే అనుమానాస్పద లింకులు, సందేశాలకు స్పందించవద్దన్నారు. ప్రభుత్వ దర్యాప్తు సంస్థల పేరుతో ఎవరైనా భయపెడితే కంగారు పడొద్దని నేరుగా పోలీసులను సంప్రదించాలని కోరారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైనట్లు బావిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ముమ్ముందు కూడా కొత్త తరహా సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం వున్నందున అప్రమత్తంగా వుండాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు పోలీసుస్టేషన్ సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు, కళాశాల ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఇ ఇంతియాజ్‌బాష, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి మోహన్‌దాస్, అధ్యాపకురాలు కీర్తన, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో అవగాహనతో పాటు పలు సూచనలు...

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



దృష్టిలోపం గురించి చెబుతున్న డాక్టర్ నరసింహులు

రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ధర్మవరం డిపో ఆవరణంలో డిపో మేనేజర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విశ్రాంతి కంటి వైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు పలుసూచనలు అందించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రమాదాలను జరగకుండా ప్రమాదాలను గుర్తించే అతి ముఖ్యమైన భాగం దృష్టి మీద కేంద్రీకృతమై ఉంటుందని ఆర్టీసీ డ్రైవర్లకు దృష్టిలోపాని కి ఎలాంటి సందేహాలు ఉన్న ఎప్పటికప్పుడు డాక్టర్ సలహాలు తీసుకుంటూ జాగ్రత్త వహించాలని డాక్టర్ డ్రైవర్లకు తెలియపరిచారు. అప్పుడే ప్రయాణికులను గమ్యస్థానానికి సుఖాంతంగా చేర్చవచ్చని తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ, స్థానిక యువర్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సహాయ సహకారాలతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 22 మంది ఆర్టీసీ సిబ్బంది రక్తదానం చేయడం చాలా సంతోషదాయకమన్నారు. రెడ్ క్రాస్ సంస్థతో పాటు యువర్స్ ఫౌండేషన్ సమన్వయంతో సేవా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సత్యనారాయణ తో పాటు డాక్టర్ నరసింహులు, పోలా ప్రభాకర్, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్చార్జ్ శ్రీరాములు, గ్యారేజీ ఇంచార్జ్ సికిందర్, రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




రక్తదానం చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు

## మలిరెడ్డిపల్లిలో శ్రీబైలాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ

**లేపాక్షి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**




ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని మలిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీబైలాంజనేయ స్వామి విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆంజనేయ స్వామి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించి ప్రాణప్రతిష్ఠ గావించారు. అనంతరం ఆంజనేయస్వామి విగ్రహాన్ని వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రతిష్ఠ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు గావించి హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి రూ. లక్ష విరాళం

**లేపాక్షి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



కమిటీ సభ్యులకు విరాళం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని బినలవానేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి బిఎం ప్రభాకర్ కుటుంబసభ్యులు ఆలయ కమిటీ సభ్యులకు లక్ష రూపాయలను అందచేశారు. గతంలో గ్రామంలో భజన మందిరం వుండేదని భజన మందిరం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు కమిటీగా ఏర్పడి ఆ ప్రాంతంలో రామాలయం నిర్మాణాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో బిఎం ప్రభాకర్ కుటుంబసభ్యులు లక్ష రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటాచారి, అశ్వత్థనారాయణ, వెంకటేశులు, రంగప్ప, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 14న శ్రీ వెంకటేశ్వర స్వామి గోపుర కలిశ స్థాపన

### అధ్యక్షులు లింగం వెంకటేశులు

**కణేకల్లు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర గల శ్రీ భూ సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయం గోపురం కలిశ స్థాపన ఈ నెల 14వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు లింగం వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు లింగం వెంకటేశులు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఉదయం ఆరు గంటలకు హోమములు ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 9.45 నుండి 10.15లోపు గోపుర కలిశ స్థాపన జరుగుతుందున్నారు. అనంతరం మహా మంగళహారతి 12గంటలకు ప్రసాద వినియోగం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తాదులు ఎల్లరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## కూలీలతో వెళ్తున్న వాహనం బోల్తా..

### పలువురి కూలీలకు గాయాలు.



సంఘటనాస్థలంలో బోల్తాపడిన ఆటో

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**



వివరాలు తెలుసుకుంటున్న

మండల పరిధిలోని హోసగుడ్డం గ్రామ సమీపంలో కూలీలతో వెళ్తున్న ఆటో మంగళవారం బోల్తా పడి ఆరు మంది కూలీలు గాయాల పాలైయ్యారు. ఈ విషయం తెలుసుకున్న డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి సంఘటనాస్థలానికి చేరుకొని గాయాలైన వారిని వెంటనే బళ్లారి విమ్స్‌కు చికిత్సకు తరలించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని అశోక సిద్దాపురం గ్రామం నుండి బళ్లారి పట్టణ సమీపంలోకి మిరపకాయలు కోసేందుకు ఆటోలో పనికి వెళుతున్న సమయంలో హొసగుడ్డం వద్ద ఆటో బోల్తా పడిందన్నారు. ఈ సంఘటనలో కర్ణాటకలోని అశోక సిద్దాపురం, డి.హీరేహాళ్ మండలంలోని కల్యం, రాయదుర్గం మండలంలోని పల్లేపల్లి గ్రామాలకు చెందిన కూలీలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వెంటనే గాయపడిన వారిని బళ్లారి విమ్స్‌కు తరలించామని, ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సువర్ణ భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి పుట్టపర్తి - ఆర్డిఓ సువర్ణ

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



ఆర్డిఓ సువర్ణ

పుట్టపర్తి డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో భూముల క్రమబద్ధీ కరణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో సువర్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందని తెలిపారు. వేగంగా ప్రామాణికమైన విధానాన్ని అందు బాటులోకి తెచ్చేవిధంగా రెవెన్యూ యంత్రాంగం కృషిచేస్తుందని తెలిపారు. డివిజన్ పరిధిలో అభ్యంతరము లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి కీలకంగా ముందడుగు వేయడం జరిగిందన్నారు. దీనివల్ల నిరుపేదలకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఒక మంచి అవకాశమన్నారు. ప్రభుత్వ జీవో నెంబర్ 30ను అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2025 పేరిట భూముల క్రమభద్రీకరణ చేపడతామని తెలిపారు. డిసెంబర్ 31 వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 2019 అక్టోబర్ 15 ప్రామాణిక తేదీగా తీసుకొని ఆ తేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలను అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సీసీఎల్ఏ అధికారులు అత్యంత వేగంగా ప్రామాణికమైన దరఖాస్తు విధానాన్ని మీసేవ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ ఉంటుందని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. దారిద్రరేఖ కొద్దిగా ఉండి 151 నుండి మూడు వందల గజాలు లోపు ఆక్రమణలకు బేసిన్ ధరలో 15 , రిజిస్ట్రేషన్ ఫీజులో 50 చెల్లించాలని,దారిద్ర రేఖకు ఎగువ ఉన్నవారు పూర్తి రిజిస్ట్రేషన్ చెల్లించాలని తెలిపారు.450 గజాలు మించిన ఆక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిన్ ధరకు ఐదురెట్లు 100 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అందుకు సిద్ధంగా లేకుంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు. లేఅవుట్లు స్థలాలు కాలువలు, నది పరివాహక మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్లో నిర్దేశిత స్థలాలు జలవరుణులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోమన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఐటి చెల్లింపు దారులై ఉండకూడదని,నాలుగు చక్రాల వాహనం ఉండకూడదని స్పష్టం చేశారు. ఇప్పటికే స్వీకరించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటామని, డివిజన్ వ్యాప్తంగా తాసిల్దారు పర్యవేక్షణలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలను పరిశీలిస్తారన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ వార్డు కార్యాలయంలో ప్రదర్శిస్తామని అభ్యంతరాలు స్వీకరించి తాసిల్దారులు తుది జాబితాను సబ్ కలెక్టర్, ఆర్ డి ఓ కు పంపిస్తారన్నారు. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో కోరారు.

## సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే అమిలినేనిని ఆహ్వానించిన బంజారాలు..

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**



సేవాలాల్ జయంతి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

ఈ నెల 13 నుండి 15వరకు సేవాఘడ్‌లో జరిగే సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు, జగదంబ అమ్మవారి 9వ వార్షికోత్సవానికి రావాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుని బంజారాలు ఆహ్వానించారు. అనంతరం సేవాలాల్ జయంతి గోడపత్రికలను ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేయించారు. బంజారాలు తమకు బంజారా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని, గిరిజన తాండాలకు తారు రోడ్డు వేయించాలని, ముద్దినాయనపల్లి గ్రామంలో ఉన్న గిరిజన పాఠశాలకు ప్రహరి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని వినతిపత్రం అందజేశారు. తప్పకుండా తగు శాఖల మంత్రి వర్యుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను బంజారాలు ఘనంగా ఘజమాలతో సన్మానించారు.

## కమనీయం శ్రీ నరసింహుని కళ్యాణం

### గోవింద నామంతో మార్మోగిన విప్రమలై కొండలు...

**రాయదుర్గం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**



కళ్యాణోత్సవంలో పాల్గొన్న డిఎస్పీ రవిబాబు, సీఐలు



కళ్యాణోత్సవంలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు...

మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో వెలసిన శ్రీ విప్రమలై లక్ష్మినరసింహస్వామి కళ్యాణం కమనీయంగా జరిగింది. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నాగుల కట్ట వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ కట్ట వద్ద శ్రీ నరసింహస్వామి లక్ష్మినవేతంగా కళ్యాణం జరిగింది. వేదమంత్రాల విచారణతో భాజ భజంత్రిల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 5జంటలకు సామూహిక వివాహం కూడా నిర్వహించారు. సామూహిక వివాహాలకు మంగళ్యదారణను పట్టణానికి చెందిన విశ్వనాథ్ వెనిగర్ గోపాల్‌రెడ్డి పేరు మీ కెరేటాపళ్ళు అందించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బిఎన్‌టి తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కార్యదర్శి గురురాఘవేంద్ర, ప్రసాద్, కోశాధికారి ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, జిఎం. నరసింహులు, సభ్యులు గుర్నాథరెడ్డి, రామారెడ్డి, నరసింహులు, తిమ్మారెడ్డి, వెంకట్రరెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళ్యాణదుర్గం డివిజన్ డిఎస్పీ రవిబాబు, రాయదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్సై బాలరాజు సిబ్బంది తదితరులు పాల్గొని శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

## పట్టణంలోని మోడల్‌స్కూల్‌లో ఎదుర్కొంటున్న విద్యార్థుల సమస్యలను తక్షణమే తీర్చాలి.

### - అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్లపై తక్షణమే విచారణ చేపట్టాలి. - డిప్యూటి డిఈఓకు, స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

**రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**



డిప్యూటి డిఈఓకు వివరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు..

పట్టణంలో ఉన్న మోడల్‌స్కూల్‌లో ఎదుర్కొంటున్న విద్యార్థుల సమస్యలను తక్షణమే తీర్చాలని, స్కూల్‌లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్లపై తక్షణమే విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు బంగి శివ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం డిప్యూటి డిఈఓకు మరియు స్థానిక తహసీల్దార్‌కు ఆయన వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఎన్ఎంఎంఎస్ కోచింగ్ ఇస్తూ 1500 నుంచి 3000దాకా విద్యార్థులతో డబ్బులు వసూలు చేయడం జరిగిందని విద్యార్థులు ఎస్ఎఫ్ఐకి వివరించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ విషయంపై వార్త దినపత్రికలో కూడా విద్యార్థులకు సక్రమంగా భోజనం చేయడం లేదని, నాణ్యత లేని భోజనాలు విద్యార్థులకు పెట్టడం జరుగుతుందని, అన్నంలో పురుగులు రావడం ఇలా రకరకాల సమస్యలకు కూడా ప్రచురితమైయ్యాయన్నారు. ఈ విషయంపై సోషల్ అడిట్ అధికారులు కూడా తనిఖీలు నిర్వహించారన్నారు. కానీ వాస్తవాలు ఏంటి, అవాస్తవాలు ఏంటి అన్ని ఇప్పటివరకు అధికారులు బయట పెట్టని సందర్భాలు ఉన్నాయన్నారు. విద్యార్థులతో పది పరీక్షలు తిద్దించడం, తరగతులు బోధించడానికి సరిగ్గా ఉపాధ్యాయులు హాజరు కావడం లేదని, విద్యార్థులు తెలిపారన్నారు. విద్యార్థులు స్కూలుకు హాజరైన సంఖ్య ఒక్కటైతే మోడల్ స్కూల్ యాజమాన్యం మరో సంఖ్యను పెంచి అక్రమాలకు పాల్పడుతున్నారని, పలు సమస్యలపై పత్రికా ప్రచురితం అయినప్పటికి ఎలాంటి చర్యలు విద్యాశాఖ అధికారులు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ఆ స్కూల్‌లో జరిగిన సమస్యలో వాస్తవాలు ఏంటి, అవాస్తవాలు ఏంటి అన్ని నిర్ధారించి ఆ మోడల్ స్కూల్లో విద్యార్థులు ఏ సమస్యలు ఎదుర్కొంటున్నా వాటిని తక్షణమే విద్యాశాఖ అధికారులు గుర్తించాలని డిప్యూటి డిఈఓ, తహసీల్దార్‌ను కోరామన్నారు. లేని పక్షంలో రాయదుర్గం మోడల్‌స్కూల్ ఎదుట విద్యార్థులతో కలిసి దశలవారిగా ఆందోళన నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వలి, లోకేష్, అశోక్, గణేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు గట్టి బందోబస్తు సిఐ

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

శ్రీ కొండమీదవెంకటరమణస్వామి బ్రహ్మోత్స వాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ గట్టి బందోబస్తు ఏర్పాటుచేశామని సిఐ కరుణాకర్ తెలిపారు .మంగళవారం బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్‌ల్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగ ఆయన విలేకర్లసమావేశంలో మాట్లడుతూ కొండమీదరాయుడు ఉత్స వాల్లో నిరంతరం డ్రోన్లతో నిఘా ఏర్పాటుచేశామన్నారు.ట్రాఫిక్ అంతరాయం కలుగకుండ భారీ వాహనాలు దారి మల్లిస్తామన్నారు.తాడిపత్రి నుండి వచ్చేవాహనాలను నారాయణప్ప కుంట వద్దనుండి భద్రంపల్లిమీదగా నేషనల్ హైవేమీదుగా పోవాలి నార్పల నుండి వచ్చేవాహనాలను ఉప్పరపల్లి మీదుగా అనంతపురంలోకి చేరుకుంటా యి.దేవరకొండ పైకి ప్రవేటు వాహనాలకు అనుమతిలేదు దేవాదాయశాఖ ఏర్పాటుచేసిన వాహనాల్లో మాత్రమే భక్తులు కొండ పైకి వెల్లాలి,రథో త్స వం సందర్బంగ బందోబస్తులో భాగ ంగా 3 సిఐలు,14మంది ఎస్ఐ లు,150 మంది పోలీసులు బందోబ స్తులో పాల్గొంటారు, ఎలాంటి దొం గతనాలు జరుగకుండ క్రైమ్ పోలీ సుల నిఘా ఏర్పాటుచేయడమై నది. వాహనాలను పోలీసులు సూసి ంచిన పార్కింగ్ ప్రదేశంలోనే వాహ నాలను నిలుపుకో వాలి, భక్తుల రద్దీ చిన్నపిల్లను వారి తల్లిదండ్రులను జాగ్రతగా చూసుకోవాలన్నారు.


సిఐ కరుణాకర్

# ప్రాథమిక ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రాథమిక ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఓటు హక్కు కల్పించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆప్టా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు సి.గోపాల్‌రెడ్డి, కె.వెంకటరత్నం, రాష్ట్ర అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్.మురళీమోహన్, ఆర్థిక కార్యదర్శి శంకర్‌మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.నారాయణ, జీవి నరేష్, పార్నపల్లి శ్రీనివాసులు, పి.కుళ్లాయప్ప, ఆర్.రమేష్ పాల్గొనా న్నరు.



# అనంతపురం డిఈఓను ఇబ్బందులకు గురిచేయడం మంచి పద్దతి కాదు

**- ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే కమిషనర్, ఆర్జెడి, ఎస్పీలకు ఫిర్యాదు చేస్తాం**

**- ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య, సర్వీసెస్ అసోషియేషన్ హెచ్చరిక**

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

సౌమ్యుడు అయినటువంటి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్‌బాబును తమ వ్యక్తిగత పనుల కోసం నిబంధనలకు విరుద్దంగా చేయాలని ఒత్తిడి చేసి వేదింపులకు గురిచేయడం మంచి పద్దతి కాదని ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య సర్వీసెస్ అసోషియేషన్ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు బండారు శ్యామ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లోకేశ్వర్‌రెడ్డి, కోశాధికారి వంశీ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంత మం ది ఉపాధ్యాయులు వారి సొంత పనులు చేయడం లేదని, ప్రభుత్వ నిబంధ నలకు విరుద్దంగా వారు చెప్పిన వారికి, వారు కోరిన పోస్టింగ్ ఇవ్వలేదని, గత జిల్లా విద్యాశాఖ అధికారి అనంతపురం జారీ చేసిన ఉ త్తర్వులను పాటించకపోగా, అదే ఉత్తర్వులను రద్దు పరచాలని పలు రకాలుగా కుల సంఘాల మాటున సౌమ్యుడైన జిల్లా విద్యాశాఖ అధజకారిని కులాల పేరుతో మానసికంగా ఇబ్బంది పెట్టడం జరుగుతుందన్నారు. ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు వారి విధుల విషయంలో ఎవరైనా ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారని అయిన ప్పటికీ కొంత మంది ఉపా ధ్యాయులు, కుల, విద్యార్థి సంఘాల పేరుతో జిల్లా విద్యాశా ఖాధికారి విధులకు తీవ్ర ఆటంకం కలిగించడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్య సర్వీసెస్ అసోషి యేషన్ ఉమ్మడి అనంత పురం జిల్లావారు, జిల్లా విద్యాశాఖ కార్యా లయ సిబ్బంది తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. అదే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారిని మానసికంగా ఇబ్బందికి గురి చేసిన వారిపై విద్యాశాఖ కమిషనర్, ఆర్జెడి, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.


: ప్రెస్ నోట్‌ను చూపుతున్న విద్యాశాఖ ఉద్యోగులు

# సినిమా ఫంక్షన్‌లో రాజకీయాలు, ఇది మెగా వారి..? దగారాజకీయం..? - కెవి.రమణ విమర్శ

అనంతపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బ్యూరో

ప్రఖ్యాతిగాంచిన నటుడు చిరంజీవి ఒక సినిమా ఫంక్షన్‌లో జై జనసేన అని అనడం, భావ్యం కాదు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. అలా రాజకీ యాలు మాట్లాడాలనుకున్నప్పుడు ఆంధ్ర రాష్ట్ర అభివృద్దిని గురించి మాట్లాడి ఉంటే అందరూ హరి ంచేవారు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజం, తాను మెగా హీరో అయినా ప్రజారాజ్యాం పార్టీ పెట్టిన ప్పుడు కేవలం 18 సీట్లు వచ్చాయి,

అదే జగన్ హీరో కాకపోయినా, కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి దగ్గరగా 67 సీట్లు వచ్చాయి. ప్రతిపక్షంలో కూర్చు న్నాడేగాని, పిరికిపంద లాగా ఇంకో పార్టీలో విలీనం చేయలేదు అన్నారు. 150 మేకలున్న వైసిపి, 11 మేకలకు పడిపోయిందని ప్రజా ప్రతినిధులను జంతువులతో పోల్చడం, అంటే ప్రజారాజ్యం తరపున గెలిచిన 18 మంది ఎమ్మెల్యేలు సరాసరి ఇంకో పార్టీ లోకి వెళ్లిపోవడం, అంటే వారు ఏ రకానికి చెందిన జంతువులో మెగా స్టారే చెప్పాలని కెవి.రమణ నిలదీశారు. ఇలాంటి దిగజారుడు సెటైర్లు వేయడం బట్టి తన స్థాయిని తానే దిగజార్చుకుంటున్నట్లు అయింది అన్నారు. మల్టీప్లెక్స్‌లు, సినిమా టికెట్ ధరలు పెరిగిన తర్వాత సినిమా హిట్ అయిందంటేనే ప్రేక్షకులు సినిమాథియేటర్‌కు వెళ్తున్నారు. అలాంటి పరిస్థితులలో సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్‌లో రాజకీయ ప్రసంగాలు చేయడం వలన సినిమాలకు అనుకున్నంత ఓపెనింగ్స్ రావడం లేదనేది ప్రజాహక్కు, ఓపెనింగ్స్ రాకపో యినా కూడా సినిమా బాగుంటే తర్వాత రోజుల్లోనైనా కలెక్షన్లను ఎవరూ ఆపలేరని కొన్ని సిని మాలు నిరూపించా యన్నా రు. కొన్ని సినిమాల ప్రీ రిలీజ్ ఫం క్షన్‌లో రాజకీయపరంగా వైసిపికి వ్యతిరేకంగా మాట్లాడ డం వలన వారి సినిమాలు డిపాజిట్లు కూడా దక్కించు కోవడం లేదు అన్నారు. దసరా సినిమాకి పాజిటివ్ టాక్ రావడం వలన ఆ సినిమా కలెక్షన్లను ఎవరు ఆపలేకపోయారు. అదే విధంగా మెగా ఫ్యామిలీ నుంచి మరో పెద్ద హీరో రామ్‌చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ అట్టర్‌ఫ్లాప్ అయింది ఆయన విమర్శి ంచారు. దీని వలన మెగా ఫ్యామిలీ అర్థం చేసుకో వాల్సింది ఏమిటంటే, సినిమాకెళ్తే అయ్యే ఖర్చు ఎక్కువ అవ్వడం వలన సినిమా హిట్ అయితే థియేటర్‌కు వెళ్లి చూస్తారని, లేకపోతే పైరసీ లేక, ఓటిటికి వచ్చే వరకు ఎదురు చూస్తారని, ఓటిటి ప్లాట్‌ఫారం వచ్చిన తర్వాత చిన్న స్థాయి హీరో నటించినా కూడా కథలో వైవిద్యం ఉండి, డైరెక్టర్ మంచిగా తీస్తే ప్రేక్షకులు ఆదరిస్తారని రుజు వైంది అన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద పెద్ద హీరోలకు కూడా క్రేజ్ తగ్గబోతోంది అని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఉండదు అని ఆయన చెప్పారు. అందుకే విజ్ఞతను, ప్లాట్ ఫారాన్ని మరిచి మాట్లాడితే మాట్లాడిన వారే నష్టపోతారని ఆయన చెప్పారు.


కె.వి.రమణ

# పిఎంఎంఎస్‌ఏతో మాతృ, శిశు మరణాలు నిర్మూలన - డాక్టర్ శివకృష్ణ

రాప్తాడు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంధు మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మాతృత్వ, శిశు మరణాల నివార ణకు, చిన్నారుల మెరుగైన ఆరోగ్య సంరక్షణను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ (పిఎంఎంఎస్ఏ) పథకం విశేషంగా దోహదపడుతుందని వైద్యాధికారి శివకృష్ణ అన్నారు. పిఎం ఎంఎస్ఏ పథకంలో భాగంగా మండలంలోని పిహెచ్‌సిలో మంగళ వారం నిర్వహించిన పిఎంఎంఎస్ఏ శిబిరంలో సుమారు 70మంది బాలిం తలు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అంద జేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న సేవలను, తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివప్రసాద్, సూప ర్‌వైజర్ అరుణ, నరసింహ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్‌బాబు, ఫార్మసి ఆఫీసర్ మూర్తి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మసేద్య పరికరాల కోసం నమోదు చేసుకోండి - జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి బి.రఘునాథరెడ్డి

రాప్తాడు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ప్రభుత్వ రాయితీపై ఎపియంఐపి పథకం ద్వారా సూక్ష్మసేద్య పరికరాల మంజురుకోసం నమోదు చేసుకోవాలని జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి బి.రఘునాథరెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా తెలియజేస్తూ.. రాప్తా డు నియోజకవర్గంలోని రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండ లాలలోని 3778 మంది రైతులు 5460.72 హెక్టార్ల విస్తీర్ణంలో నమోదు చేసుకున్నారని వారిలో 950 మంది రైతులు, 1262.05 హెక్టార్ల విస్తీర్ణంలో తమ రైతు వాటాలను డిజిటల్ పేమెంట్ల రూపంలో చెల్లించారని, వారిలో 840 మంది రైతులకు గాను, 1129.46 హెక్టార్ల విస్తీర్ణంలో కలెక్టర్ ద్వారా మంజూరు చేయబడినదని, వారిలో 12న ఉదయం 9:00 గంటలకు రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యులు పరిటాల సునీత 214 మంది రైతు లకు సుమారు 2 కోట్ల 59 లోల విలువైన సూక్ష్మ సేద్య పరికరాలు డ్రిప్, స్ప్రింక్లర్లను పంపిణీ చేయడం జరిగుతుంది. వేదికను రాప్తాడు మండల కేంద్రంలో గల బైపాస్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. కావున రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండల రైతులు, అధికార్లు, ప్రజా ప్రతినిధులు హాజరు కావలసిందిగా జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి బి.రఘునాథరెడ్డి తెలియజేశారు.

# పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్**

శింగనమల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త


మండల వ్యాప్తంగా నివాస స్థలాలు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కల్లుమడి, తరి మెల గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పేదలకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో చాలా మంది పేదలకు స్థలాలు లేక ప్రభుత్వం ఇచ్చే నగదు సరిపోక అనువుగాని స్థలాలు ఇవ్వడం వల్ల చాలా మంది లబ్దిదారులు ఆ ప్రాంతాల్లో నివశిం చడానికి ఇష్టపడక, ప్రభుత్వ గృహాలు నిర్మించుకోలేదని, ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో కంప చెట్లు ఏర్పడి అధ్వానంగా తయారైనట్లు వారు విమర్శిం చారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలను మంజూరు చేయాలని ప్రభుత్వ స్థలాలు లేని చోట్ల ప్రైవేట్ స్థలాలను గుర్తించి ప్రభుత్వం కొనుగోలుచేసి పేదలకు పంపిణీ చేయాలని, గృహ నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షు లు మధుయాదవ్, రామసుబ్బారెడ్డి, సుంకన్న, సురేష్, నాగరాజు, నల్లప్ప, ఆదె మ్మ, నాగవేణి, నల్లమ్మ, చికెన్‌బాషా, మసూద్‌వలి, వెంకటేష్‌రెడ్డి, మహ బూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

# జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త


కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రవాణాశాఖ, పోలీసుశాఖ, రూరల్ డెవలప మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాశా ల ఎఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వ ర్యంలో రోడ్డు భద్రత వారోత్స వాల్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఎం.వీర్రాజు మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారత దేశం అన్ని రకాలుగా అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో పోటీ తత్వం ఉరుకు పరుగుల ప్రయాణాలతో అధిక జనాభాతో రద్దీరోడ్లు అతివేగం నిర్లక్ష్య పు డ్రైవింగ్‌తో ప్రమాదాలు భారిన పడి కుటుంబానికి దూరమవుతున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కెసి సత్యలత మాట్లాడుతూ.. మద్యం సేవించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ.. వాహనాలు నడప రాదన్నారు. హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, ఆర్టిసి సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమణానాయుడు, బి.రామకృష్ణ, ఇన్స్‌పెక్టర్ రాజేంద్రనాథ్ యాదవ్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి రంగయ్య తదితర అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు.


జిల్లా రవాణా శాఖ అధికారి ఎం.వీర్రాజు

# ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో సైబర్ సెక్యురిటీపై అవగాహన

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో సైబర్ సెక్యురిటీపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. డిజిటల్ ప్రపం చంలో సురక్షితంగా ఉండటానికి ప్రాధాన్యతను విద్యార్థు లకు తెలియజేయడం లక్ష్యంగా, ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ డా.పద్మశ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సాంకేతిక యుగంలో సైబర్ సెక్యురి టీపై అవ గాహన చాలా కీలకమని హైలెట్ చేశారు. 3 టౌన్ సిఐ శాంతిలాల్, ఆయన బృందం ఈ సెషన్‌ను నడిపిం చారు. వారు వివిధ రకాల సైబర్ ముప్పులు, ఆపదల నివారణ చర్యలపై విలువైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో 300 మందికిపైగా విద్యార్థులు సైబర్ వాలెంటీర్స్‌గా సైన్ అప్ చేశారు, తమ కమ్యునిటీలోట్ల అవగాహన పెంచడం, సురక్షితమైన ఆన్లైన్ ప్రాక్టీసెస్‌ను ప్రోత్సహించడం కోసం కట్టుబడటానికి సిద్దమయ్యారు.


సైబర్ సెక్యురిటీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో తీరిన విద్యార్థినిల దాహార్తి

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

గత ఏడాది కాలంగా తాగునీటి సమస్యతో విద్యార్థినిలు పడుతున్న ఇబ్బందికి మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారు. నగరంలోని గిల్డాఫ్ సర్వీస్ పక్కనున్న ఎస్‌సి ప్రీమెట్రిక్ బాలికల వసతిగృహంలో ఏడాది నుండి ఆర్ఒప్లాంట్ మరమ్మతులకు గురికావడంతో విద్యార్థినిలకు నీటి కష్టాలు మొదలయ్యా యి. దీనిపై వారు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. నిధుల లేమితో మరమ్మతులు చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వసతి గృహాల్లో మరమ్మతు పనులు చేపట్టింది. ఈ పనులు ప్రారంభించేందుకు గత నెలలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వసతి గృహానికి వెళ్లారు. ఈ సమయంలో విద్యార్థినిలు తాగునీటి కష్టాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆర్ఒ ప్లాంట్ చెడిపోయిందని తాగేందుకు కొళాయి నీరు వాడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ఆర్ఒ ప్లాంట్ మరమ్మతులు చేయిస్తానని హామి ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులు 40 వేల రూపాయలతో తాగునీటి ఆర్ఒ ప్లాంట్‌ను మరమ్మతులు చేయించారు. దీంతో విద్యార్థినిల తాగునీటి కష్టాలు తీరాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో నీటి సమస్య తీరడంతో విద్యార్థినిలు, వసతిగృహంలోని వార్డెన్లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.


వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన దృశ్యం


నీటిని సేవిస్తున్న విద్యార్థినిలు

# అహుడ లేఅవుట్ల అభివృద్ధికి వేగంగా అడుగులు

**అనంతపురం, కోడూరు, ధర్మవరం లే అవుట్లపై సమీక్షించిన అహుడా చైర్మన్ టి సి వరుణ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

అహుడా లేఔట్లు వేగంగా అభివృద్ధి చేయాలని అహుడా చైర్మన్ టి సి వరుణ్ జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ లు అధికారులను ఆదేశించారు.మంగళవారం అనంతపురం అహుడ కార్యాలయంలో చైర్మన్ టీసీ వరుణ్ అధ్యక్షతన వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అహుడ వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అహుడ లేఅవుట్ల అభివృద్ధికి చేపట్టాల్సిన పలు కార్యక్రమాల గురించి పబ్లిక్ హెల్త్, అహుడ ప్లానింగ్ అధికారులతో చర్చించారు. ముఖ్యంగా అనంతపురం, కోడూరు ధర్మవరం లే అవుట్ల అభివృద్ధి విషయం గురించి చైర్మన్ టి సి వరుణ్ పలు సూచనలు చేశారు. అత్యంత వేగంగా ఆహ్లాదకర వాతావరణంలో అత్యాధునిక వసతుల కల్పనతో లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అహుడ లే అవుట్ లలో ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికి భద్రతతో పాటు మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి గౌరీ శంకర్రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుష్యంత్, ప్లానింగ్ ఆఫీసర్ ఎండి ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు రేవంత్ కుమార్ రెడ్డి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అహుడ చైర్మన్ వైస్ చైర్మన్లు

# పంచాయితీలో డ్రైనేజీ సమస్య తలేత్తకుండా చర్యలు. కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్క లపల్లి కాలనీ పంచాయితీలో నివసి ంచే ప్రజలు ఎవరు డ్రైనేజీ సమస్య తో ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుని పంచా యితీలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మాజీ జెడ్పీటిసి వేణుగోపాల్,మాజీ మండల కన్వీనర్ జయకృష్ణ, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 కార్యదర్శి యు.హిదయతుల్లా తెలిపారు. మంగళవారం కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 కార్యదర్శి యు.హిదయతుల్లా కక్కలపల్లి కాలనీ పంచాయితీ అమరావతి నగర్‌లో వేచిన డ్రైనేజీ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలోని అమరావతి నగర్‌లో నివాసించే ప్రజలు డ్రైనేజీ కాలువ లేక డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి నాయకులు,ప్రజలు తీసుకపోవడంతో పంచాయితీలోని ప్రజలు ఎవరు డ్రైనేజీ కాలువ,తాగునీటితో ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుని పంచాయితీలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో అమరావతి నగర్‌లో రూ.4 లక్షలతో డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.పంచాయితీలోని డ్రైనేజీ కాలువ ఎప్పటికీ అప్పుడు కార్మికులతో శుభ్రం చేయింతూ కాలువలపై బ్లీసింగ్ పౌడర్ వేయడంతో పాటు వీధులో పాగింగ్ చేయించి ప్రజలు ఆనారోగ్యం భారినపడకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.


డ్రైనేజీ కాలువను పరిశీలి స్తున్న కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I కార్యదర్శి యు.హిదయతుల్లా.

# రహదారి భద్రత మారోత్సవాలు 2025

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

విద్యార్థులకు రహదారి భద్రతపైన అవగాహన కల్పించాలని మంగళవారం నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రవాణా శాఖ వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం యు.మణికంఠ మాట్లాడుతూ.. విద్యార్థులు అందరు రహదారి భద్రతపైన అవగాహన ఉండాలని అలాగే సూచనలు పాటించాలని తెలిపారు. కదిరి ఎంవిఐ వరప్రసాద్ మాట్లాడుతూ.. రహదారి సూచనలు పాటించడం చాలా ముఖ్యమని అందరూ సూచనలు పాటించి ప్రమాదాలు నివారించాలని కోరారు. అనంతరం ఆటో డ్రైవర్స్, యజమానులతో బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ .జగన్‌మోహ న్‌రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని వైఎస్ ఆర్‌సిపి కేంద్ర పార్టీ కార్యాల యంలో జిల్లా వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆలూరు సాంబశి వారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వైఎస్ఆర్‌సిపి పరిస్థితిని చర్చించారు.


వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆలూరు సాంబశివారెడ్డి

# టిడిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**అనంత రూరల్ మండల టిడిపి నాయకులు.**

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ జెడ్పీటిసి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాముదాయి రఘు,మాజీ కన్వీనర్ జయకృష్ణా,టిడిపి నాయ కులు సూరి,మురళి,మాజీ ఎంపిటిసి బాలు, వీరాంజినేయులు, రామాంజినేయులు, రత్నమోహన్ పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామ పంచాయితీ ఎంబీపల్లికి పోవు రోడ్డు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహయ సహకారాలతో ఎన్ఆర్ జీఎస్ నిధుల కింద రూ.2 కోట్ల 50 లక్షలు మంజూరైన దాదాపుగా 4 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు పనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివద్దిని గాలికి వదిలేసిగ్రా మాలనుఆదోగత పాలుచేయ డం జరిగిందని కాని కూటమి ప్రభుత్వం అధికార ంలోకి వచ్చిన తరువాత రాప్తాడు నియోజక వర్గంలోని అన్ని గ్రామాల అభివృ ద్ధి కోసం ఎమ్మెల్యే పరి టాల సునీత సిఎం చంద్రబాబు నాయుడు తోను,డిప్యూటీ సిఎం పవన కళ్యాణ్‌తోను అధికా రులతో మాట్లాడి కోట్ల రూపాయాలు నిధులు తీసుకవచ్చి గ్రామాల్లో సిసి,బీటి రోడ్లు ఏర్పాటు చేయిస్తూ గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిం చడం జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్య మవుతుందన్నారు.గతంలో ఎంబిపల్లి పోవుటకు బీటి రోడ్డు లేక గ్రామస్తులు తీవ్రిబ్బందులు పడడం జరిగేదని,గ్రామస్తుల ఇబ్బందులను ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టిలో ఉంచుకుని ఆ గ్రామానికి బీటి రోడ్డు మంజూరు చేయిం చడంతో ఎమ్మెల్యే పరిటాల సునీత సహయ సహకారాలతో ఎంబీపల్లికి పోవు రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్‌జీఎస్ నిధులు మంజూరు కావడంతో ఆ నిధులతో బీటి రోడ్డు ఏర్పాటును వేయడం జరిగిందన్నారు.


రోడ్డును పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

# భూముల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**పాళ్యంతండా రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ శ్రీధరమూర్తి**


.రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీధరమూర్తి

పామిడి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

భూములకు సంబందించి అన్ని సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని తహశీల్దార్ శ్రీధరమూర్తి పేర్కొన్నారు. మండల పరిదిలోని పాళ్యంతండా ప్రజల విజ్ఞప్తి మేరకు మంగళవారం తహశీల్దార్ శ్రీధరమూర్తి రెవెన్యూ సందస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వార రైతుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అభివృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు. బంజరు భూములను సాగు చేసుకుంటున్నామని డి.పారం పట్టా ఇవ్వాలని రెండు, రిజిష్టర్ ద్వార సంక్రమించిన డి.ఫారం పట్టాలను ఆన్‌లైన్ చేయాలని రెండు, చిన్న చిగురుకొండ నందు స్మశాన వాటికకు భూమిని కేటాయించాలని ఒకటి, మెటేషన్ కోసం రెండు, సాగులో ఉన్నటువంటి భూమి ఆన్‌లైన్‌లో లేదని, ఆన్‌లైన్‌లో ఉన్న భూమిని తొలగించాలని కొందరు అర్జీలను అందజేయగా వాటన్నింటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీధరమూర్తి హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్, విఆర్ఓ పరంజ్యోతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**( మొదటి పేజీ తరువాయి )** ఈ కమిటీ నందు ఉన్నదన్నారు. బాలల సంక్షేమం మరియు రక్షణ అందించడంలో ప్రతి డిపార్ట్మెంటు కార్యాచరణతో పని చేయాలని గ్రామ, మండల స్థాయిల్లో పిల్లల రక్షణ కమిటీలు ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బడి వయసున్న పిల్లలు తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించేలా చూడాలన్నారు. బాలల హక్కులు, బాల్య వివాహాలపై అన్ని స్థాయిల్లో ప్రత్యేక అవగాహన క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. అనాథలు, యాచకులు మరియు వీధి బాలల డేటాను మండలాల వారీగా సమర్పించాలి.హాని కలిగించే పిల్లల డేటా మరియు స్కూల్ డ్రాప్ అవుట్‌ల పిల్లల డేటా సమర్పించాలి. అంగ న్వాడి కేంద్రాలలో పనిచేసే సిబ్బంది ప్రతి ఒక్కరు పారదర్శకంగా మీ విధులు నిర్వర్తించాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయి కమిటీల ను ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించాలని జెడ్పీ సీఈవోకు సూచించారు. గ్రామస్థాయి కన్వీనర్‌గా ఎంఎస్‌కే వ్యవహరిస్తారు. మొత్తం 12 విభాగాల డేటాను ఎంఎస్‌కెతో సచివాలయం వారీగా సేకరించాలి. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మొదట పోక్సో కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తిం చాలి బాల్య వివాహాల నిర్మూలనకు పోలీసు, రెవెన్యూ, ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనా న్నరు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి మాట్లాడుతూ, మిషన్ వాత్సల్య పథకం యొక్క ప్రాముఖ్యత కమిటీ యొక్క ప్రాధాన్యతను పి పి టి ద్వారా కమిటీ సభ్యులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డిఇఓ క్రిష్టప్ప , సోషల్ వెల్ఫేర్ డిడి శివ రంగ ప్రసాద్, డిఎంహెచ్ఓ ఫిరోజ్ బేగం , సి పి ఓ విజయ్ కుమార్, ఎస్‌డిపిఓ విజయ్ కుమార్, క్రీడల జిల్లా డిఎస్డి వో ఉదయభాస్కర్, స్కిల్ డెవలప్మెంట్ డిఎస్డివో హరికృష్ణ, డిసిపిఓ మహేష్ , నాగలక్ష్మి మరియు మురళీ ధర్ పీవోస్, ఏసీఎల్ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఉమ్మడి జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


హాజరైన సంబంధిత శాఖల అధికారులు

